పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి

15న కామారెడ్డిలో బీసీ ఆక్రోశ సభ

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదించాలని, దానిని 9వ షెడ్యూల్‌లో పెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని వక్తలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమం కన్నా మహా ఉద్యమాన్ని చేపడతామని, రిజర్వేషన్లు సాధించే వరకూ తమ ఉద్యమాన్ని ఆపమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యాలు, మోసాలపై ఈనెల 15న కామారెడ్డిలోని సత్య కన్వెన్షన్‌లో వేలాదిమందితో నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి గౌరవ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు, వైస్ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్, డాక్టర్ విజయ భాస్కర్, తదితరులతో కలిసి సభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. తమిళనాడు తరహాలో డ్రాఫ్ట్ రూపొందించి వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 42 శాతం బిల్లు పెట్టి ఆమోదించాలని, 9వ షెడ్యూల్‌లో పెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. పార్టీలు రోజుకో మోసం... పూటకో దగా చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ ఆక్రోశ సభకు స్థానికులతో నిర్వహణ కమిటీ వేశామని రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు తెలిపారు. సమావేశంలో వివిధ సంఘాలు, సమితి నాయకులు చామకూర రాజు, యాదయ్యగౌడ్, శ్రీకాంత్, రాపోలు జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



బీసీ ఆక్రోశ సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఈశ్వరయ్య, చిరంజీవులు, విశారదన్ మహారాజ్, డాక్టర్ విజయభాస్కర్



పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును ఆవిష్కరిస్తున్న డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ సూరజ్ పిన్ని

నగర పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం

- ఒత్తిడితో కూడిన జీవనం, నిద్రలేమి కారణం: ఏఐఎన్‌యూ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి, నిద్రలేమి కారణంగా పురుషులు వంధ్యత్వ సమస్యలు పెరుగుతున్నాయని బంజారాహిల్స్ ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఎగ్జికూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ పూర్ణచద్రారెడ్డి అన్నారు. నగరంలోని పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతోం దని, ప్రతీ ఇద్దరు మహిళలు, పురుషుల్లో లైంగిక, జనన సంబంధిత సమస్యలు పెరుగుతు న్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సూరజ్ పిన్నితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం (సంతాన రాహిత్యం), లైంగిక పటుత్వం లోపించడం లాంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. పురుషుల కోసం రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలో ఆండ్రాలజిస్టు పరీక్షలతో పాటు హార్మోన్ ప్రొఫైలింగ్, ప్రోస్టేట్ స్క్రీనింగ్, జీవనశైలి అంచనా, వీర్యపరీక్షలు ఉంటాయని తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం

బేగంపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో తాగునీటి సమస్య నెలకొనడంతో స్థానికులు కార్పొరేటర్ కొలను లక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం డివిజన్‌లోని దాసారంబస్తీ, సి.టైప్ కాలనీ, ఎల్ఐజీ కాలనీ, రవీంద్రనగర్ ప్రాంతాలకు చెందిన పలువురు కార్పొరేటర్‌ని కలిసి తాగునీరు సక్రమంగా రావడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె సమస్యను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వాటర్‌వర్క్స్ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా, వాటర్‌వర్క్స్ మేనేజర్ హిందుజాను కలిసి బీఆర్ఎస్ నేత బాల్‌రెడ్డి తాగునీటి సమస్యను చెప్పారు. దీంతో ఆమె ఆయా ప్రాంతాల్లో పర్యటించి తాగునీరు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే తమ సిబ్బంది ద్వారా సమస్యను పరిష్కరించారు. ఆయా ప్రాంతాలకు తాగునీరు సరఫరా కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అమరజ్యోతి కేంద్రాన్ని త్వరలో ప్రారంభించాలి

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక అమరజ్యోతి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని త్వరలో కలిసి విజ్ఞప్తి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. బుధవారం అమరజ్యోతి కేంద్రాన్ని చిన్నారెడ్డి సందర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన తొలిదశ, మలిదశ ఉద్యమకారుల స్మారకం కోసం నిర్మించిన అమరజ్యోతి కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని చిన్నారెడ్డి తెలిపారు. ఈ కేంద్రాన్ని ప్రజల సందర్శనం కోసం వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంగణంలో భారీ సమావేశ మందిరం, క్యాంటీన్, విశాలమైన ప్రదేశం, ఎస్కలేటర్లు ఉన్నాయని అమరవీరుల స్మారక కేంద్రం నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిన ప్రముఖ శిల్పి ఎంవీ రమణారెడ్డి ఆయనకు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గంటా జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.



అమరవీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని సందర్శించిన చిన్నారెడ్డి, శిల్పి రమణారెడ్డి, ప్రొఫెసర్ గంటా జలంధర్‌రెడ్డి

టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అధ్యక్షుడి బహిష్కరణ

- మరికొందరిపైనా వేటు
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభల నిర్వహణ కార్యక్రమాల కోసం అడహక్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి టీడబ్ల్యూజేఎఫ్ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితూడి బాపూరావును శాశ్వతంగా బహిష్కరించాలని తీర్మానించింది. వీరి ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 'వీరంతా కొంతకాలంగా సంఘం నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో టీబ్ల్యూజేఎఫ్‌కు భంగం కలిగిస్తూ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. సంఘం సభ్యత్వ రుసుంను దుర్వినియోగం చేశారు. ఇక నుంచి వీరికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)తో ఎలాంటి సంబంధం లేదు. వీరు నిర్వహించే సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు టీడబ్ల్యూజేఎఫ్‌కు సంబంధం లేదన్న విషయాన్ని జర్నలిస్టు మిత్రులు, సంఘం శ్రేయోభిలాషులు గుర్తించాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య పేర్కొన్నారు.

సమాజసేవలో ఇంజనీరింగ్ విద్యార్థులు



ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొన్న ముఫకంజా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

బంజారాహిల్స్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.3లోని ముఫకంజా ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమాజసేవలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుడి తండా గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్‌బీవీ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ తరఫున ఇంజనీరింగ్ విద్యార్థులు వారం రోజులపాటు గ్రామంలోనే ఉండి మూఢ నమ్మకాలు, పరిసరాల శుభ్రతతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో విద్యాసాగర్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ మహిపాల్ సింగ్‌రావత్, రిజిస్ట్రార్ నర్సింహారావు పాల్గొన్నారు.

డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఉద్యోగులకు హెల్త్ కార్డు

- వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఉద్యోగులందరికీ త్వరలో హెల్త్ కార్డు ఇవ్వనున్నట్లు వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హెల్త్ సెంటర్, రెనోవా ఆస్పత్రుల ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ.ఘంటా చక్రపాణి ఉద్యోగులకు అందించనున్న కుటుంబ ఆరోగ్య కార్డును ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పచక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్. విజయారెడ్డి, హెల్త్ సెంటర్, బోధనేతర సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో రెనోవా ఆస్పత్రి డాక్టర్లు డా.కెఆర్.స్వారిఫ్, డా.కృష్ణప్రభాకర్, డా.హేమంత్, డా.హిమాకాంత్, డా.వారిస్, డా.సూర్య, డా.అక్రమ్ అలీ, డా.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రొ.ఘంటా చక్రపాణి

వీసా గడువు ముగిసినా అక్రమంగా తిష్ఠ

- నైజీరియన్ స్మగ్లర్ ఆటకట్టించిన హెచ్ న్యూ టీమ్
- దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసిన నగరంలో అక్రమంగా ఉంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ న్యూ) డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం... నైజీరియాకు చెందిన ఓన్యూక్యూ కిలేచీ విక్టర్.. స్టూడెంట్ వీసాపై 2021 లో ఇండియాకు వచ్చి బెంగళూరులోని నోబుల్ కాలేజీలో బీసీఏలో చేరాడు. కొద్దిరోజులకే చదువు మానేసిన ఓన్యూక్యూ కిలేచీ విక్టర్.. బెంగళూరులోని నైజీరియన్స్‌తో కలిసి కమీషన్ తీసుకుని బెంగళూరు, హైదరాబాద్‌లోని పెడ్లర్స్‌కు డ్రగ్స్ సరఫరా చేసేవాడు. డ్రగ్స్ స్మగ్లర్స్‌పై నిఘా పెట్టిన హెచ్‌న్యూ పోలీసులు.. బంజారాహిల్స్‌లో ఓ డ్రగ్స్ పెడ్లర్‌తో కలిసి ఓన్యూక్యూ కిలేచీ విక్టర్ తిరుగుతున్నట్లు సమాచారం అందింది. రంగంలోకి దిగిన హెచ్ న్యూ పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పెడ్లర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా.. నైజీరియన్ వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడం, 2024 ఏప్రిల్‌లోనే వీసా గడువు ముగిసిపోయినట్లు గుర్తించారు. అతని పాస్‌పోర్టు మాత్రమే 2028 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉంది. దీంతో ఓన్యూక్యూ కిలేచీ విక్టర్‌ను దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీ.సీ. సజ్జనార్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టులో విమానం ఎక్కించి వారి దేశానికి డిపోర్టేషన్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 మంది నైజీరియా స్మగ్లర్స్‌ను హెచ్ న్యూ పోలీసులు డిపోర్టేషన్ చేశారని, 2022 నుంచి ఇప్పటి వరకు 33 మంది విదేశీ స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.

పోలీసులకు చిక్కిన హత్య కేసు నిందితుడు

ఖైరతాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఓ వ్యక్తి తలపై బండ రాయితో మోది హత్య చేసిన నిందితుడిని ఖైరతాబాద్ పోలీసులు మూడు నెలల అనంతరం అరెస్టు చేశారు. నిందితుడిని సీసీ ఫుటేజీల ద్వారా గుర్తించినా, అతడు పోలీసులకు చిక్కకపోవడంతో ఫొటోను వార్తా పత్రికల్లో ప్రచురించడంతో ఆచూకీ తెలిసింది. డీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం .. ఆగస్టు 5వ తేదీన చింతలబస్తీకి చెందిన ఓ వ్యక్తి ఖైరతాబాద్ మెట్రోస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా చనిపోయి ఉన్న సరేందర్ అలియాస్ తాతను చూసి పోలీసులకు సమాచారం అందించాడు. తలపై బండరాయితో కొట్టిన ఆనవాళ్లు ఉండడంతో నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు వార్తాపత్రికల్లో నిందితుడి ఫొటోను వేయడంతో బుధవారం పోలీసులకు అతడి ఆచూకీ తెలియడంతో ఆరాంఘర్‌లో నిందితుడైన రింగుల అశోక్ అలియాస్ పుష్ప అలియాస్ పశుపతి(45)ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కాగా, నిందితుడిపై పలు సెక్షన్ల కింద మూడు కేసులు ఉన్నాయని డీఐ సైదులు తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితుడు

బాస్కెట్ బాల్ క్రీడను అభివృద్ధి చేస్తాం

- అసోసియేషన్ అధ్యక్షుడు రావుల శ్రీధర్‌రెడ్డి

హైటెక్‌సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బాస్కెట్ బాల్ క్రీడను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. బాస్కెట్ బాల్ క్రీడను అభివృద్ధి చేసేందుకు వోక్సెన్ యూనివర్సిటీ క్రీడా విభాగంతో తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఒప్పందం చేసుకుంది. బుధవారం మాదాపూర్‌లోని ఓ హోటల్లో జరిగిన సమావేశంలో వోక్సెన్ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ రౌల్ విల్లామరిన్ రోడ్రిగ్, క్రీడా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. బాస్కెట్ బాల్ క్రీడాకారులకు వోక్సెన్ క్యాంపస్‌లో శిక్షణ ఇస్తారు. బాస్కెట్ బాల్ క్రీడను అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని డాక్టర్ రౌల్ వి.రోడ్రిగ్ తెలిపారు. తెలంగాణ కాలేజ్ బాస్కెట్ బాల్ లీగ్ పోటీల్లో 20 కళాశాలల జట్లు పాల్గొంటాయని తెలిపారు. అనంతరం క్రీడాపోటీలకు చెందిన టీషర్ట్, బాల్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.పృథ్వీశ్వరరెడ్డి, స్పోర్ట్స్ హెడ్ విశాల్ పాల్గొన్నారు.



టీషర్ట్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ రౌల్ విల్లామరిన్ రోడ్రిగ్

విద్యార్థినిపై లైంగిక దాడి

- నిందితుడికి 25 ఏళ్ల జైలు, రూ. 10 వేలు జరిమానా

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో జూనియర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ సీనియర్ విద్యార్థికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే... సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన ఆశం శ్రీరాములు(18) నగరంలోని ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న జూనియర్ విద్యార్థిని(16)పై కన్నేశాడు. ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. బాలిక నగ్న ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. వాటిని చూపించి డబ్బు ఇవ్వాలని వేధించాడు. ఈ క్రమంలో బాలికపై శ్రీరాములు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కాలేజీ వెళ్లకుండా ఇంట్లో ఉండడంతో తల్లిదండ్రులు మందలించగా జరిగిన విషయం చెప్పింది. దాంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా లాలాగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టి పోలీసులు పక్కాగా ఆధారాలు సేకరించి నిందితుడుని నాంపల్లి 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు శ్రీరాములుకు 25 జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారు.

ముదిరాజ్‌లకు తీవ్ర అన్యాయం : పల్లెబోయిన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆరోపించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పరి నారాయణ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.వరలక్ష్మి, మహాసభ ఉపాధ్యక్షులు వెంకటనర్సన్న, బి.సత్తయ్య, యాదన్న, ప్రధాన కార్యదర్శి పి.వెంకటనర్సయ్య, రాజు, తదితరులతో కలిసి ఈనెల 21న నిర్వహించనున్న మహాసభ 11వ వార్షికోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయ హస్తం, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ-డి నుంచి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతీ సొసైటీకి ఉచిత చేపపిల్లల పంపిణీ బదులుగా నగదు బదిలీ చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో మహాసభ నాయకులు టి.స్వరూప, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆధ్యాత్మిక మహా సమ్మేళనం

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): హైబిజ్ వన్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు అమీర్‌పేట్ డీకే రోడ్డులోని జీహెచ్ఎంసీ మైదానంలో ఆధ్యాత్మిక మహా సమ్మేళనం, కార్తీక మహోత్సవం వైభవంగా జరగనుంది. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇండో నేపాల్ రుద్రాక్ష ఆర్గనైజేషన్ ఫౌండర్, చైర్మన్ డా.జి.పాండురంగారావు, హైబిజ్ వన్ వ్యవస్థాపకులు, ఎండీ డాక్టర్ జె.సంధ్యారాణి, నిర్వాహకులు ఎం.రాజ్‌గోపాల్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. పూజలు, హోమాలు, వ్రతాలు, పారాయణాలు, అభిషేకాలు ఒకే వేదికపై జరుగుతాయని డాక్టర్ జె.సంధ్యారాణి తెలిపారు. 16న అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం, డాక్టర్ రాజేంద్రకుమార్‌గౌడ్‌తో కార్తీక పురాణ విశిష్టత ప్రవచనం ఉంటుందని తెలిపారు. ప్రవేశం ఉచితం అని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వేంకటేశ్వర ఆలయ ఈవో శ్రీనివాస్‌శర్మ, చైర్మన్ అర్జున్, ధర్మకర్తల మండలి సభ్యులు

బాధ్యతలు సంపూర్ణంగా నిర్వహించాం

- కమ్మ సంఘం నేతలు

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమకు అప్పగించిన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించామని, కాంగ్రెస్ అభ్యర్థి విజయంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమాఖ్య ప్రతినిధులు, వివిధ కమ్మ సంఘాల నాయకులు జి.శ్రీరామకృష్ణప్రసాద్, బొబ్బ రంగారావు, వేమూరి వెంకటేశ్వరరావు, ఎలవర్తి రామకృష్ణ, ఇరుకులపాటి నరసింహారావు, వై.ఉదయ్ కిరణ్, ఎస్.ఎల్.నరసింహారావు, తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ నేతృత్వంలో తాము జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించామని అన్నారు. తమ సామాజిక వర్గానికి చెందిన వారిని ప్రత్యేకంగా కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని చెప్పామని అన్నారు. కాలనీలలో ఓటింగ్ శాతం పెరిగిందని, తమ కృషి వలన నవీన్‌యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి అండగా ఉంటామని, తమకు ఇచ్చిన హామీలను సీఎం నెరవేర్చాలని అన్నారు. 14న ఉదయం విజయోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో సమాఖ్య నాయకులు ఎం.సాయితులసి, పి.నరేంద్ర, అనిల్‌బాబు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల నాయకులు

16 నుంచి అయ్యప్ప మండల పూజలు

బంజారాహిల్స్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప ఆలయంలో ప్రతి యేటా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అయ్యప్ప మండల పూజలు ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్‌శర్మ, చైర్మన్ అర్జున్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులతో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 16న గణపతిపూజ, అఖండ దీపారాదన, సర్వతోభద్రమండల దేవతా ఆహ్వాన కలశస్థాపన, మహాగణపతి హోమం, ధ్వజారోహణముతో వేడుకలు మొదలవుతాయన్నారు. ప్రతీ రోజు స్వామి వారికి పడి పూజ మహోత్సవంతో పాటు భక్తులకు అన్నదానం, సాయంత్రం అల్పాహారం అందించనున్నట్టు చెప్పారు. డిసెంబరు 7న అష్టోత్తర కలశాలతో స్వామి వారికి అభిషేకము, 14న గజారోహణ మహోత్సవం, 27న మహా పూర్ణాహుతి, లక్ష పుష్పార్చన వంటి ప్రత్యేక వేడుకలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఉన్నం సుబ్బారావు, దినేష్‌కుమార్, గొట్టిపర్తి శరత్‌బాబు, గందమ కళ్యాణి, ఎక్స్ అఫిషియో సభ్యుడు మురళీధర్‌శర్మ, అర్చకులు శ్రీనివాస్‌శర్మ, శేషుకుమార్, శశి, రామకృష్ణ పాల్గొన్నారు.

రేపు రన్ ఫర్ నషా ముక్త్ భారత్ 2కె రన్

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ మాఫియా ఒక పద్ధతి ప్రకారం యువతులకు మాదకద్రవ్యాలను అలవాటు చేస్తూ వారిని తమ నియంత్రణలో పెట్టుకుని వ్యభిచారంలోకి బలవంతంగా దింపుతున్నారని వేక్ అప్ హ్యూమానిటీ సంస్థ చైర్మన్ ఇష్తేకార్ అహ్మద్ షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సెక్యూరిటీ కౌన్సిల్, వివిధ సంస్థల సహకారంతో ఈనెల 14న నెక్లెస్ రోడ్డు సంజీవయ్య పార్కు నుంచి అతిపెద్ద జాతీయ జెండా వరకు రన్ ఫర్ నషా ముక్త్ భారత్ పేరుతో 2కె రన్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంస్థ అధ్యక్షుడు సయ్యద్ నూర్, కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ వాసేతో కలిసి ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఇటీవల రన్ నిర్వహించామని, ప్రస్తుతం నగరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కువగా పదోతరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని అన్నారు. ఆ మత్తులో నేరాలకు, ప్రమాదాలకు కారణం అవుతున్నారని తెలిపారు. ఇతర దేశాల డ్రగ్స్‌ను అడ్డుకోవాలని సూచించారు. మాదకద్రవ్య రహిత భారత్ కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో సంస్థ జాతీయ సమన్వయకర్త మహ్మద్ ముదసీర్ జుహా, లలిత్, అద్నాన్, అజర్ షరీఫ్ పాల్గొన్నారు.



తెలుగు చిత్రకళా రంగంలో తమదైన ప్రత్యేకతకు చాటుకున్న ఆరుగురు ఆర్టిస్టులు గీసిన 'బ్లాక్ అండ్ వైట్' రేఖాచిత్రాల మాలికలు కళాభిమానులను అలరిస్తున్నాయి. రకరకాల థీమ్స్‌తో తెల్ల కాగితంపై నల్ల గీతలతో ఆకృతి దాల్చిన 90కుపైగా రేఖాచిత్రాలు అదుర్స్ అనిపించాయి. శంకర్ పామర్తి, తల్లావజల శివాజీ. మాకినీడి శ్రీనివాసరామ్, రాజేష్ నాగులకొండ తదితరులు వేసిన ఈ చిత్రాలు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని ఐకాన్ ఆర్ట్‌గ్యాలరీలో ప్రదర్శిస్తున్నారు. ఈ నెల 16 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందనినిర్వాహకులు చెప్పారు.

- (హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)



పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును ఆవిష్కరిస్తున్న డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ సూరజ్ పిన్ని

నగర పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం

- ఒత్తిడితో కూడిన జీవనం, నిద్రలేమి కారణం: ఏఐఎన్‌యూ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి, నిద్రలేమి కారణంగా పురుషులు వంధ్యత్వ సమస్యలు పెరుగుతున్నాయని బంజారాహిల్స్ ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. నగరంలోని పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతోం దని, ప్రతీ ఇద్దరు మహిళలు, పురుషుల్లో లైంగిక, జనన సంబంధిత సమస్యలు పెరుగుతు న్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సూరజ్ పిన్నితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం (సంతాన రాహిత్యం), లైంగిక పటుత్వం లోపించడం లాంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. పురుషుల కోసం రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలో ఆండ్రాలజిస్టు పరీక్షలతో పాటు హార్మోన్ ప్రొఫైలింగ్, ప్రోస్టేట్ స్క్రీనింగ్, జీవనశైలి అంచనా, వీర్యపరీక్షలు ఉంటాయని తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అధ్యక్షుడి బహిష్కరణ

- మరికొందరిపైనా వేటు
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభల నిర్వహణ కార్యక్రమాల కోసం అడహాక్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి టీడబ్ల్యూజేఎఫ్ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితూడి బాపూరావును శాశ్వతంగా బహిష్కరిం చాలని తీర్మానించింది. వీరి ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 'వీరంతా కొంతకాలంగా సంఘం నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో టీబ్ల్యూజేఎఫ్‌కు భంగం కలిగిస్తూ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. సంఘం సభ్యత్వ రుసుంను దుర్వినియోగం చేశారు. ఇక నుంచి వీరికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)తో ఎలాంటి సంబంధం లేదు. వీరు నిర్వహించే సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు టీడబ్ల్యూజేఎఫ్‌కు సంబంధం లేదన్న విషయాన్ని జర్నలిస్టు మిత్రులు, సంఘం శ్రేయోభిలాషులు గుర్తించాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య పేర్కొన్నారు.

వీసా గడువు ముగిసినా అక్రమంగా తిష్ఠ

- నైజీరియన్ స్మగ్లర్ ఆటకట్టించిన హెచ్ న్యూ టీమ్
- దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసిన నగరంలో అక్రమంగా ఉంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ న్యూ) డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం... నైజీరియాకు చెందిన ఓన్యూక్వూ కిలేచీ విక్టర్.. స్టూడెంట్ వీసాపై 2021 లో ఇండియాకు వచ్చి బెంగళూరులోని నోబుల్ కాలేజీలో బీసీఏలో చేరాడు. కొద్దిరోజులకే చదువు మానేసిన ఓన్యూక్వూ కిలేచీ విక్టర్.. బెంగళూరులోని నైజీరియన్స్‌తో కలిసి కమీషన్ తీసుకుని బెంగళూరు, హైదరాబాద్‌లోని పెడ్లర్స్‌కు డ్రగ్స్ సరఫరా చేసేవాడు. డ్రగ్స్ స్మగ్లర్స్‌పై నిఘా పెట్టిన హెచ్‌న్యూ పోలీసులు.. బంజారాహిల్స్‌లో ఓ డ్రగ్స్ పెడ్లర్‌తో కలిసి ఓన్యూక్వూ కిలేచీ విక్టర్ తిరుగుతున్నట్లు సమాచారం అందింది. రంగంలోకి దిగిన హెచ్ న్యూ పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పెడ్లర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా.. నైజీరియన్ వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడం, 2024 ఏప్రిల్‌లోనే వీసా గడువు ముగిసిపోయినట్లు గుర్తించారు. అతని పాస్‌పోర్టు మాత్రమే 2028 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉంది. దీంతో ఓన్యూక్వూ కిలేచీ విక్టర్‌ను దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీ.సీ. సజ్జనార్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టులో విమానం ఎక్కించి వారి దేశానికి డిపోర్టేషన్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 మంది నైజీరియా స్మగ్లర్స్‌ను హెచ్ న్యూ పోలీసులు డిపోర్టేషన్ చేశారని, 2022 నుంచి ఇప్పటి వరకు 33 మంది విదేశీ స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.

విద్యార్థినిపై లైంగిక దాడి

- నిందితుడికి 25 ఏళ్ల జైలు, రూ. 10 వేలు జరిమానా

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో జూనియర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ సీనియర్ విద్యార్థికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే... సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన ఆశం శ్రీరాములు(18) నగరంలోని ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న జూనియర్ విద్యార్థిని(16)పై కన్నేశాడు. ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. బాలిక నగ్న ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. వాటిని చూపించి డబ్బు ఇవ్వాలని వేధించాడు. ఈ క్రమంలో బాలికపై శ్రీరాములు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కాలేజీ వెళ్లకుండా ఇంట్లో ఉండడంతో తల్లిదండ్రులు మందలించగా జరిగిన విషయం చెప్పింది. దాంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా లాలాగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టి పోలీసులు పక్కాగా ఆధారాలు సేకరించి నిందితుడుని నాంపల్లి 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు శ్రీరాములుకు 25 జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారు.

బొమ్మలు అదుర్స్



తెలుగు చిత్రకళా రంగంలో తమదైన ప్రత్యేకతకు చాటుకున్న ఆరుగురు ఆర్టిస్టులు గీసిన 'బ్లాక్ అండ్ వైట్' రేఖాచిత్రాల మాలికలు కళాభిమానులను అలరిస్తున్నాయి. రకరకాల థీమ్స్‌తో తెల్ల కాగితంపై నల్ల గీతలతో ఆకృతి దాల్చిన 90కుపైగా రేఖాచిత్రాలు అదుర్స్ అనిపించాయి. శంకర్ పామర్తి, తల్లావజల శివాజీ. మాకినీడి శ్రీనివాసరామ్, రాజేష్ నాగులకొండ తదితరులు వేసిన ఈ చిత్రాలు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని ఐకాన్ ఆర్ట్‌గ్యాలరీలో ప్రదర్శిస్తున్నారు. ఈ నెల 16 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందనినిర్వాహకులు చెప్పారు.

- (హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)

బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి

తిరుమలగిరి నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అధికారుల బాధ్యతారాహిత్యం ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. ఎన్నో ఏళ్ల క్రితం బొల్లారం బజార్‌లో గాంధీ పార్కును ఆనుకుని ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్‌ను తొలగించడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అక్కడి వారంతా సికింద్రాబాద్, తుంకుంట, అల్వాల్, లోత్‌కుంట తదితర ప్రాంతాల్లో దిన సరి కూలీలుగా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటారు. పనుల నిమిత్తం వీరు అధికంగా బస్సుల ద్వారానే ప్రయాణం సాగిస్తుంటారు. అయితే కంటోన్మెంట్ అధికారులు షెల్టర్‌ను కొత్తగా నిర్మిస్తామని ఉన్న షెడ్డను తొలగించారు. ఇప్పటి వరకు తిరిగి షెల్టర్‌ను నిర్మించలేదు. దీంతో బస్సుల ద్వారా రాకపోకలు కొనసాగిస్తున్న వారు బస్ షెల్టర్ లేక నానా అవస్థలు పడుతున్నారు. దీంతో పక్కనే ఉన్న షాపుల వద్ద కూర్చుని బస్సుల కోసం వేచి చూస్తున్నారు. కంటోన్మెంట్ అధికారులు ఆర్టీసీ అధికారులు పరిశీలించి వెంటనే షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



ప్రయాణికుల ఇక్కట్లను చూడలేక సత్యసాయి సంస్థ ద్వారా బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయించాం. కంటోన్మెంట్ అధికారులు కొత్తగా షెల్టర్‌ను నిర్మిస్తామని ఆ షెల్టర్‌ను తొలగించారు. ఇప్పటివరకు తిరిగి ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు బస్‌స్టాప్ పక్కన ఉన్న షాపుల వద్ద బస్సుల కోసం వేచి చూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బస్ షెల్టర్ వద్ద కొంతమంది ఆ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి ఆర్టీసీ, కంటోన్మెంట్ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో తిరిగి బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి.

- పీ.టీ.అశోక్ కుమార్, బొల్లారం నివాసి



బస్ షెల్టర్ ప్రాంతం



షాపుల వద్ద కూర్చున్న ప్రయాణికులు

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు : డీసీపీ

- లాడ్జి, హోటళ్ల నిర్వాహకులతో సమావేశం

అడ్డగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : లాడ్జిలు, హోటళ్లలో బస చేసేందుకు వస్తున్న సందర్శకుల నుంచి పూర్తి వివరాలు సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం సికింద్రాబాద్ పరిధిలో ఉన్న లాడ్జిలు, రెస్టారెంట్‌లు, హోటళ్ల యజమానులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఢిల్లీలోబాంబు పేలిన ఘటనతో సికింద్రాబాద్‌లో భద్రత విషయంలో అప్రమత్తంగా ఉన్నామన్నారు. లాడ్జిలకు వచ్చేవారి నుంచి ఆధార్, సెల్‌ఫోన్ ఇతర వివరాలు తీసుకున్న తర్వాతనే బస చేసేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సరే పోలీసుల నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు తనిఖీలకు వచ్చినప్పుడు వారు అడిగిన రికార్డులు చూపించాలని పేర్కొన్నారు. ప్రతి లాడ్జి, హోటళ్లు, రెస్టారెంట్లలో సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని, మూడు నెలల బ్యాకప్‌తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హోటళ్లు లాడ్జీలకు అనుమానిత వ్యక్తులు వస్తే వెంటనే ఆయా పోలీస్‌స్టేషన్లకు వెంటనే సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గోపాలపురం ఏసిపి సుబ్బయ్య, గోపాలపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రష్మీ పెరుమాళ్

ట్రైబల్ వెల్ఫేర్ వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో సైన్స్ ఫెయిర్

బోయినపల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లిలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో బుధవారం సైన్స్ ఫెయిర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ శాస్త్ర విభాగాల్లో తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ముందస్తుగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చందనా సర్పే ముఖ్యఅతిథిగా, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్.కోటాజి అతిథిగా పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన పలు రకాల పరికరాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక భావనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.అముక్త మాల్యద, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, టిడబ్ల్యూ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ హెచ్‌డబ్ల్యూఓ నీలిమా తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న చందనా సర్పే, ఆర్.కోటాజి

మంత్రి చొరవతో విద్యార్థికి పునర్జన్మ

రెజిమెంటల్‌బజార్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్సీ హాస్టల్ విద్యార్థి కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. జగిత్యాల జిల్లా ధరూర్ ఎస్సీ హాస్టల్‌లో మల్యాల మండలం మద్దుట్ గ్రామానికి చెందిన బొల్లే హిమేష్‌చంద్ర ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అక్టోబరు 23న హాస్టల్ భవనంపై దుస్తుల కోసం వెళ్లగా పిడుగుపడి గాయాలయ్యాయి. అధికారులు స్థానిక ఆస్పత్రిలో చూపించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. ఈ విషయం జిల్లా ఎస్‌డీడీపీ రాజ్‌కుమార్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లడంతో కలెక్టర్‌తో మాట్లాడి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. వైద్య ఖర్చులు ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆస్పత్రి యాజమాన్యానికి మంత్రి హామీ ఇచ్చారు. పూర్తి ఆరోగ్యంతో బాలుడు బుధవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యాడు. బాలుడికి వైద్యం కోసం అయిన రూ.18 లక్షలను బుధవారం ప్రభుత్వమే చెక్కురూపంలో అధికారులు ఆస్పత్రికి అందించారు. విద్యార్థి వైద్యం కోసం సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఐఏఎస్ అధికారులు జ్యోతిబుద్ధ ప్రకాశ్, క్షితిజ, రాజ్‌కుమార్‌లకు హాస్టల్ వార్డెన్ సంపత్, స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ పోలీసుల పర్యటన

బౌద్ధనగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం బుధవారం చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జగన్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు మెట్టుగూడ, చిలకలగూడలో పర్యటించారు. చిలకలగూడ బస్టాప్ వద్ద ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. అనంతరం ఆలుగడ్డబావి మెట్రోపిల్లర్ 1125 సమీపంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం స్థల సేకరణను పరిశీలించారు. పాదచారులు సురక్షితంగా రోడ్డును దాటే విధంగా తగిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రిసిటీ అధికారులు పాల్గొన్నారు.

మేడిబావిలో కార్పొరేటర్ పర్యటన

బౌద్ధనగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ బుధవారం మేడిబావి తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. సిబ్బందితో డ్రైనేజీలో పూడుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తీయించారు. స్థానికంగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని, రోడ్లపైకి మురుగ వస్తుందని స్థానిక మహిళలు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. సీవరేజీ పైపులైన్లకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న రేషన్‌షాపులను తనిఖీ చేసి అక్కడ అమ్మే వస్తువుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుశాల్, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారిణి చాముండేశ్వరి పాల్గొన్నారు.

ఒడిశా టు ముంబై.. గంజాయి సరఫరా

- 18.823 కిలోల సరుకు పట్టివేత
- వదిన మరిదిల అరెస్టు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి సరుకు సరఫరా చేస్తున్న వదిన మరిదిలను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వీరినుంచి 18.823 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డీఎస్పీ జావీద్, సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ నాగర్‌నౌసా ప్రాంతానికి చెందిన అజయ్ కుమార్(35), రినాదేవి(40)లు సులువుగా డబ్బు సంపాదించేందుకు బీహర్ రాయగడకు చెందిన పంకజ్‌ను ఆశ్రయించారు.

ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి సరుకు సరఫరా చేస్తే ఒక్కొక్కరికి రానుపోను ఐదువేల రూపాయలు ఇస్తానని పంకజ్ చెప్పగా, వారు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఇద్దరు 18.823 కిలోల గంజాయి సరుకుతో రాయగడ నుంచి ఒడిశాకు చేరుకున్నారు. ఒడిశా నుంచి ముంబాయికి వెళ్లేందుకు ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎక్కారు. బుధవారం ఉదయం ఆ రైలు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం నం.10 వద్ద చేరుకుంది. రోజులాగే ఆగిన ఆ రైలులో రైల్వే, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఏ1 కోచ్‌లోని బెర్తు నెంబరు 16, 18లో ఒక ట్రాలీ సూట్‌కేస్‌ను తనిఖీ చేయగా 18.823 కిలోల గంజాయి పట్టుబడింది. ఇద్దరిని విచారించగా పంకజ్ అనే వ్యక్తి తమకు సరుకు ఇచ్చాడని విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం పంకజ్ పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు. వదిన మరిదిలను రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించి, సరుకును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.



గంజాయి సరఫరా చేస్తున్న నిందితులను అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

చిలకలగూడలో 15న ఉచిత రక్తదాన శిబిరం

అడ్డగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మారేడుపల్లి మండలం చిలకలగూడలోని విద్యావిహార్ హైస్కూల్‌లో 15న ఉదయం 10 గంటల నుంచి రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మారేడుపల్లి విద్యాశాఖ అధికారి డిప్యూటీ ఐఓఎస్ మదన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరానికి జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ప్రొఫెసర్ హరి గోపాల్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ శిబిరంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు రక్తదానం చేస్తారని, ఎవరైనా సరే రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.

నిధులు మంజూరు చేయండి: కార్పొరేటర్

మల్కాజిగిరి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి నిధుల మంజూరుపై వినతిపత్రం అందించారు. ముఖ్యంగా సర్దార్‌పటేల్‌నగర్ శ్మశానవాటిక సంపూర్ణ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరారు. కాకతీయనగర్‌లోని యాదవ శ్మశానవాటికకు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయగిరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో పోలీసుల తనిఖీలు

అల్వాల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సైబారాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం అల్వాల్, మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఢిల్లీలో బాంబు పేలుడు జరిగిన నేపథ్యంలో హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వాహనాలను ఆపి తనిఖీలను నిర్వహించారు. ముఖ్యంగా పీఎస్ పరిధిలో సున్నితమైన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బౌద్ధనగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): చెట్లు కొమ్మల తొలగింపు, వివిధ మరమ్మతుల కారణంగా గురువారం పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని విద్యానగర్ ఏఈ రోచిత తెలిపారు. ఎల్‌ఎస్‌నగర్ ఫీడర్ పరిధిలో ఎల్.నారాయణనగర్, వారాసిగూడ, న్యూఅశోక్‌నగర్ నాలా, అంబర్‌నగర్, పార్శీగుట్ట వైఎస్సార్ పార్కు తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

చిలకలగూడ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ అయ్యప్ప స్వామి ఆలయంలో 14, 15వ తేదీల్లో అయ్యప్ప భక్తసమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆరుగంటలకు ప్రసాద శుద్ధితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే శనివారం ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు పంచగయ నవగాభిషేకంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు.



ఎంఓయూ పత్రాలను చూపుతున్న ఐఐటీహెచ్, దక్షిణమధ్య రైల్వే ఉన్నతాధికారులు

ఐఐటీహెచ్‌తో దక్షిణమధ్య రైల్వే ఎంఓయూ

కవచ్ వ్యవస్థకు ప్రామాణికతే లక్ష్యమంటున్న అధికారులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కవచ్ వ్యవస్థ నిర్మాణాన్ని ప్రామాణికం చేయడానికై దక్షిణ మధ్య రైల్వే, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్ సంస్థలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. గురువారం రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ మురళీ కృష్ణ; ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి సమక్షంలో ఎంఓయూ పత్రాలపై చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ తేజ్ ప్రకాష్ అగర్వాల్, ఐఐటీ హెచ్ ప్రొఫెసర్ నరహరి శాస్త్రి సంతకాలు చేశారు. తాజా ఎంఓయూ మేరకు భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ వ్యవస్థ అయిన కవచ్.. కోసం మాడ్యులర్ హార్డ్‌వేర్ స్థాయిలో ఇంటర్ ఆపరేబిలిటీని అభివృద్ధి చేయనున్నట్లు ఐఐటీహెచ్ అధికారులు తెలిపారు. కవచ్ కోసం వివిధ రకాల కంపెనీల నుంచి కొనుగోలు చేసే హార్డ్‌వేర్ ఇంటర్‌ఫేస్‌లను స్టాండర్డైజ్ చేయడమే ఎంఓయూ లక్ష్యమని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కోదండాపూర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో విద్యుత్ అంతరాయం కారణంగా, కృష్ణా ఫేజ్ -2లో పరిధిలో 2375 మిమీ డయా గల పంపింగ్ మెయిన్ పైప్‌లైన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. లీకేజీని అరికట్టేందుకు జలమండలి అధికారులు అత్యవసరంగా మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ పనుల కారణంగా నగరానికి వచ్చే నీటి సరఫరాపై ప్రభావం పడుతోంది, దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడతాయని జలమండలి అధికారులు తెలిపారు. వనస్థలిపురం, ఆటోనగర్, వైశాలినగర్, నాగోల్, బడంగ్‌పేట్, లెనిన్‌నగర్, ఏఆర్ సీఐ, బర్కాస్, మైసారం, తార్నాక, బౌద్ధనగర్, లాలాపేట, మారేడ్‌పల్లి, ప్రకాశ్‌నగర్, పాటిగడ్డ, మేకలమండి, మహేంద్రహిల్స్, ఎంఈఎస్ రైల్వేలు, కంటోన్మెంట్, హస్మత్‌పేట్, బాలానగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని, ఆయా ప్రాంతాల్లో ఉండేవారు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యం



ఆదిలక్ష్మి

రెజిమెంటల్‌బజార్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పుట్టింటికి ప్రయాణమైన తన కూతురు కనిపించకుండా పోయిందని ఓ తల్లి మార్కెట్ పోలీసులను ఆశ్రయించింది. డుండిగల్‌లో ఉంటున్న దారెడ్డి ఆదిలక్ష్మి(26) భర్త బ్రహ్మారెడ్డితో గొడవపడింది. ఈ విషయం తెలుసుకున్న ఏపీ గూడురు లక్ష్మీపురం ప్రాంతంలో ఉంటున్న ఆదిలక్ష్మి తల్లి వెంకటరమణ నగరానికి వచ్చింది. అనంతరం కుమార్తెను పుట్టింటికి తీసుకెళ్లడానికి మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు తీసుకువచ్చింది. లగేజీని నేను చూసుకుంటాను అని చెప్పిన ఆదిలక్ష్మి.. తల్లిని టికెట్ తీసుకుని రమ్మని పంపించింది. తల్లి టికెట్ తీసుకొని వచ్చేసరికి ఆదిలక్ష్మి కనిపించలేదు. దీంతో తల్లి మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై మహేశ్వరి మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బొల్లారంలో యువకుడు..



సూర్యకాంత్

తిరుమలగిరి నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మూగ, చెవిటి యువకుడు అదృశ్యమైన ఘటన బొల్లారంలో జరిగింది. పోలీసులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా హంపోలీ సోనారి కుబేరికి చెందిన సూర్యకాంత్(19) బొల్లారం అల్వాల్‌లోని రీప్ ఇన్ జాయిస్ అక్షరబ్యాస్ స్పెషల్ పాఠశాలలో చదువుతున్నాడు. అయితే 9న పాఠశాల గోడ దూకి పారిపోయాడు. కుటుంబ సభ్యులను తెలిసిన వారిని వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో సంస్థ నిర్వాహకులు రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసిన వారు రవిచందర్ 9949893300, 9666382617 కు సమాచారం అందించాలని కోరారు.

తార్నాకలో వ్యక్తి ..



రవి కుమార్

అడ్డగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి కూరగాయల కోసం వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తార్నాక విజయపురి కాలనీకి చెందిన రవి కుమార్(63) మంగళవారం ఉదయం కూరగాయలు తెస్తానని ఇంటి నుంచి వెళ్లి ఆరోజు తిరిగి రాలేదు. తన భర్త రాలేదని ఫోన్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో వెంటనే భార్య పద్మావతి లాలాగూడ పోలీసులకు భర్త మిస్సింగ్ కేసు కింద ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న లాలాగూడ పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.